# తెలుసునా!

తెలుగు సదస్సు నార్త్ అమెరికా

TelusuNA! Telugu Sadassu North America

---

## మార్చి 2012 – క్విజ్

కూర్పు : రఘువర్మ బసవరాజు

---

1. తెలుగులో తొలి హాస్య నవల ఏది? రచయిత పూర్తి పేరేమిటి? ఆయన బిరుదేమిటి? ఆయన మరో ప్రసిద్ధ హాస్య రచన పేరు చెప్పగలరా?

   గణపతి.

   “చిలకమర్తి లక్ష్మీ నరసింహం (అసలు పేరు పున్నయ్య)”

   1943 లో ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి “కళా ప్రపూర్ణ”

   “వినోదములు”,”కర్పూరమంజరి”,”లండన్ సంకల్పం”.

2. విశ్వనాథ వారు హాస్య రచనలు కూడా చేశారు, తెలుసునా? విశ్వనాథవారి హాస్య నవల ఏది? వారు హాస్యనాటికలు కూడా వ్రాసారా? పేర్లు తెలుసునా?

   “హాహా హూహూ”, “విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు”

   “లోపల బయట”, ”అంతా నాటకమే”

3. "చివరకు మిగిలేది" వంటి ప్రసిద్ధ మనో వైజ్ఞానిక నవలను రచించిన బుచ్చిబాబు కలం నుండి వెలువడ్డ హాస్య నాటిక పేరు తెలుసునా?

శివరాజు వెంకట సుబ్బారావు (1916 - 1967)

"దారిన పోయే దానయ్య"

4. తెలుగునాట వాడ వాడ లాప్రదర్శింపబడి అఖండ ఖ్యాతి నార్జించిన "చింతామణి" నాటక రచయిత పూర్తి పేరు చెప్పగలరా? ఈ ప్రసిద్ధ నాటకం ఏ సంవత్సరంలో వ్రాయబడ్డది?

శ్రీ కాళ్ళకూరి నారాయణ రావు (4/28,1871-6/27,1927)

చింతామణి (1921)

5. తెలుగు వారిని హాయిగా నవ్వించి వారి హృదయాల ను ప్రేమ "పాశం" తో కట్టి పడేసి దశాబ్దాలు గడచినా "మొక్క" పోని "పాత్ర"!

గోదావరీ, గోరింటాకూ, గోంగూరా, పదహారణాలు, గిరీశం..వీటి సరసన నిలిచిన మరో అసలు సిసలు తెలుగు దినుసు అని ముళ్లపూడి వారిచే చెప్పించిన "పాత్ర"! ఫలానా "శాస్త్రి" గారికంటే ఈ "పాత్ర" ను సృష్టించిన రచయితగానే ఎక్కువమందికి తాను తెలుసునని ఆ రచయిత గర్వంగా విచారించేలా చేసిన "పాత్ర"! మొదటి భాగం వెలుగు చూసిన 46 సంవత్సరాల తర్వాతే రెండవ, మూడవ భాగాల రచన సంభవింపించిన మహత్తర హాస్యరచనలోని "పాత్ర"!

ఆ పాత్ర పేరు "తెలుసునా"? ఆ హాస్య రచన పేరేమిటి? రచయిత ఎవరు? ఆ రచన మూడు భాగాలు ఏ ఏ సంవత్సరాలలో వెలుగు చూశాయి?

పార్వతీశం,

బారిష్టర్ పార్వతీశం,

మొక్కపాటి నరసింహ శాస్త్రి (అక్టోబర్ 9, 1892 – మార్చి 1973)

మొదటి భాగం ముద్రణ – 1924, డిసెంబరు 24

రెండవ భాగం, మూడవ భాగం – 1970-71

6. "పురాణం లోని సీత వలె పురాణం సీత అందరి మన్ననలు పొందుతున్నది" అని నార్ల వెంకటేశ్వర రావు చేత, "మంచి జవనాశ్వంలా పరుగులు తీసే ఇలాంటి రేసీ ప్రోజ్ తెలుగులో రాసే వాళ్ళని వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు" అని నండూరి రామమోహనరావు చేత ప్రశంసింపబడ్డ ఈ రచయిత పూర్తి పేరు ఏమిటి? పాతిక సంవత్సరాలకు పైగా ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రికలో వెలువడి అత్యంత ప్రజాదరణ పొందిన "సగటు తెలుగు ఇల్లాలి సంసారపు ముచ్చట్ల" హాస్య వ్యాసాల సంకలనం. ఈ హ్యూమరస్ రచన – పేరు తెలుసునా?

పురాణం సుబ్రమణ్యశర్మ

ఇల్లాలి ముచ్చట్లు

1960 – 1990 ఆంధ్రజ్యోతి వారపత్రిక లో వ్యాసాలు

సంకలన రూపం – మొదటి భాగం 1968, రెండవ భాగం 1971, మూడవ భాగం "మంచంకింద మరచెంబు", నాలుగో భాగం "పూల బజారు" – 1988

పూర్తి సంకలనం 2006

7. తెలుగు సాహిత్యం లో ప్రహసనాలకు స్వతంత్ర స్థాయిని కల్పించిన రచయితగా పేరొంది,"కచటతపలు" వంటి హాస్యరచనలనందించి "హాస్య బ్రహ్మ" బిరుదు పొందిన - ఈ హాస్య రచయిత ఎవరు?

భమిడిపాటి కామేశ్వర రావు (4/28, 1897 – 8/28,1958)

8. పాతిక సంవత్సరాల సినీ జీవిత కాలంలో నూరు సంవత్సరాల వినోదాన్ని తెలుగు వారికందించిన ఈ శాస్త్రి గారు తెలుగు వారికి సుత్తి దెబ్బంటే ఏమిటో తొలిసారిగా తెలియజేశారు. తెలుగు వారెన్నడూ మరువలేని ఆ ప్రముఖ రచయిత పూర్తి పేరేమిటి? అఖిలాంధ్ర లో ప్రఖ్యాతి గాంచిన ఆయన హాస్య నాటకం పేరు తెలుసునా?

జంధ్యాల వీర వెంకట దుర్గా శివ సుబ్రహ్మణ్య శాస్త్రి.

ఏక్ దిన్ కా సుల్తాన్, గుండెలు మార్చబడును

9. "పొగ తాగని వాడు దున్నపోతైబుట్టునూ!", "డామిట్! కథ అడ్డంగా తిరిగింది.", "విధవలు పెండ్లాడవలసినదని పరాశరస్మృతి లో స్పష్టంగానున్నది...దమయంతి రెండోపెళ్ళికి, ధరనుండే రాజులు దడదడ వచ్చిరి". ఈ డయలాగులు జీవితం లో ఒక్కసారయినా విని ఆనందించని తెలుగు ప్రాణి ఉంటుందా! ఇవి సంఘసంస్కరణకై సృష్టించబడ్డ ఏ ప్రఖ్యాత హాస్య నాటకం లోనివి? రచయిత

ఎవరు? మలి కూర్పుగా 1909 లో ప్రచురింపబడ్డ ఈ పుస్తకం తొలిసారిగా ఏ సంవత్సరం లో ప్రచురింపబడ్డది? మొట్టమొదటి సారిగా ఈ నాటకం ఏ సంవత్సరంలో ప్రదర్శింపబడింది?

కన్యాశుల్కం

గురజాడ అప్పారావు (9/21, 1862 – 11/30, 1915)

తొలి కూర్పు 1897, రెండవ కూర్పు 1909

తొలి సారిగా 1892 ఆగష్టు 13 న విజయనగరం లో జగన్నాథ విలాసినీ సభ వారిచే ప్రదర్శింప బడింది.

10. అర్ధ శతాబ్దానికి పైగా తన పదహారణాల స్వచ్ఛమైన తెలుగు హాస్య రచనలతో తెలుగు వారిని కవ్వించి, నవ్వించి, మెప్పించిన చిరస్మరణీయుడు, "ఆమ్యామ్యా, తీతా – తీసేసిన తాసీల్దారు.." వంటి కొత్త తెలుగు పదాల సృష్టి కర్త – ఆ రమణీయుని పూర్తి పేరు, అసలు పేరు తెలుసునా? ఆయన బాపు తో కలిసి సృష్టించిన తొలి రచన ఏ సంవత్సరంలో ఏ పత్రికలో ప్రచురింపబడింది? ఆయన ఆత్మకథ పేరు తెలుసునా?

ముళ్ళపూడి వెంకటరమణ (వెంకట రావు) 6/28/1931-2/23/2011

1945లో "బాల" పత్రికలో రమణ మొదటి కథ "అమ్మ మాట వినకపోతే" అచ్చయ్యింది

కోతి కొమ్మచ్చి, ఇంకోతి కొమ్మచ్చి, ముక్కోతి కొమ్మచ్చి